# నో హెల్మెట్ నో పెట్రోల్

- పెట్రోల్ బంకుల యజమానులు ఈ నిబంధనలు పాటించాలి
- జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి

06


అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
గురువారం 23, జనవరి 2025 | సంపుటి :02 | సంచిక :297 | పేజీలు :05

# ఖబడ్దార్ .. తోలు తీస్తం

- హద్దు మీరి ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోం
- పేదల బతుకులు ఆగం చేసేలా ప్రవర్తిస్తే సహించం
- ఓర్వలేకే గ్రామసభలు అడ్డుకుంటున్న బీఆర్ఎస్
- తెలంగాణలో గులాబీ పార్టీ, బీజేపీ చాప్టర్ క్లోజ్
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఫైర్

04





# రూ. 264 కోట్లు !

## రైతుబంధు కింద ప్రజాధనం దుర్వినియోగం

ఉమ్మ డి వరంగల్ జిల్లాలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు కింద దుర్వినియోగం చేసిన నిధులు రూ. 264 కోట్లు. గుట్టలు, క్వారీలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, ఇటుక బట్టీలకు రైతుబంధు ఇచ్చారు. వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, జనగామ, భూపాలపల్లి, ములుగు ఆరు జిల్లాల్లో ఇలాంటి భూములు సుమారు 24 వేల ఎకరాలు ఉన్నట్లు అధికారులు లెక్క తేల్చారు. ఏ మాత్రం సాగు యోగ్యంకాని ఈ భూములకు ఎకరాకు రూ.10 వేల చొప్పున ఇప్పటి వరకు మొత్తం 11 విడతల్లో యజమానుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేశారు. ఇన్నాళ్లూ సాగులో లేని వేల ఎకరాలకు రైతుబంధు కింద వందల కోట్లు చెల్లించడం బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెల్లిందంటూ అధికారులు సైతం అవాక్కవుతున్నారు. ఈ నివేదికను ప్రభుత్వానికి పంపినట్లు సమాచారం. ఈనెల 26 నుంచి రైతు భరోసా అమలు చేయనున్న నేపథ్యంలో వ్యవసాయ భూములకు మాత్రమే పెట్టుబడి సాయం అందించాలని కాంగ్రెస్ సర్కార్ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో వ్యవసాయ, రెవెన్యూ అధికారులు ఉమ్మ డి జిల్లాలోని ఆరు జిల్లాల్లో క్షేత్రస్థాయిలో నిర్వహించిన సర్వేలో అనేక విస్తుపోయే విషయాలు వెలుగుచూసినట్లు తెలుస్తోంది.

– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

02

- ఉమ్మ డి జిల్లాలో వ్యవసాయేతర భూములు సుమారు 24 వేల ఎకరాలు
- లెక్కతేల్చిన వ్యవసాయ, రెవెన్యూ అధికారులు
- ఈ భూములకు 11 విడతల్లో పంట పెట్టుబడి సాయం
- ఎకరాకు రూ. 10 వేల చొప్పున అందించిన బీఆర్ఎస్ సర్కార్
- గుట్టలు, క్వారీలు, వెంచర్లు, ఇటుక బట్టీలకు నిధులు జమ
- క్షేత్రస్థాయి సర్వేలో అనేక విస్తుపోయే విషయాలు
- నివేదికను ప్రభుత్వానికి పంపిన అధికారులు !
- ఈ భూములకు రైతు భరోసా లేనట్టే ..
- ఈనెల 26 నుంచి రాష్ట్రవ్యాప్తంగా పథకం అమలు

# కాంట్రాక్టర్లు ముందుకు రాట్లే..

- గత ప్రభుత్వ నిర్వాకమే కారణం
- ఒప్పించి, మెప్పించి శంకుస్థాపనలు చేస్తున్నాం..
- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ
- వరంగల్ తూర్పులో అభివృద్ధి పనులు ప్రారంభం



05


# చావులోనూ వీడని స్నేహబంధం

## రెండు రోజుల వ్యవధిలో స్నేహితుల మృత్యువాత

- బైక్ అదుపుతప్పడంతో తీవ్రగాయాలు
- రెండు రోజుల పాటు కోమాలో ఉండి మృతి
- మహదేవపూర్‌లో అలుముకున్న విషాదఛాయలు

04

వారిద్దరూ చెడ్డీ దోస్తులు.. ఎక్కడికి వెళ్లినా కలిసి వెళ్లేవారు.. కలిసే వచ్చేవారు. ఒకరోజూ కలవకున్నా కనీసం ఫోన్‌లో అయినా పలకరించుకోనిదే రోజు గడవని గాఢ స్నేహ బంధం వారిది. చివరకు చావులోనూ వారి స్నేహ బంధం విడదీయరానిదంటూ రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృత్యువాత పడిన ఘటన వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలకేంద్రానికి చెందిన ఎండీ రహీం (22), జాబ్రీ అర్బాజ్(21) స్నేహితులు మహారాష్ట్రలోని సిరోంచాలో ఉర్సు ఉత్సవాలకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. – అక్షర దర్బార్, కాటారం






# రామ్ గోపాల్ వర్మకు 3 నెలల జైలు

- చెక్ బౌన్స్ కేసులో ముంబయి కోర్టు తీర్పు
- నాన్‌బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ

06



# ఏసీబీ వలలో అవినీతి చేప

- రిటైర్డ్ ఉపాధ్యాయుడి నుంచి లంచం డిమాండ్
- రూ. 10 వేలు తీసుకుంటూ పట్టుబడిన ఎస్‌టీవో




06

# ఖోఖో ఆడుతూ విద్యార్థి మృతి

ఉన్నత పాఠశాలలో ఘటన

05

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక




- ఉమ్మడి జిల్లాలో వ్యవసాయేతర భూములు సుమారు 24 వేల ఎకరాలు
- లెక్కతేల్చిన వ్యవసాయ, రెవెన్యూ అధికారులు
- ఈ భూములకు 11 విడతల్లో పంట పెట్టుబడి సాయం
- ఎకరాకు రూ. 10 వేల చొప్పున అందించిన బీఆర్ఎస్ సర్కార్
- గుట్టలు, క్వారీలు, వెంచర్లు, ఇటుక బట్టీలకు నిధులు జమ
- క్షేత్రస్థాయి సర్వేలో అనేక విస్తుపోయే విషయాలు
- నివేదికను ప్రభుత్వానికి పంపిన అధికారులు !
- ఈ భూములకు రైతు భరోసా లేనట్టే ..
- ఈనెల 26 నుంచి రాష్ట్రవ్యాప్తంగా పథకం అమలు

# రూ. 264 కోట్లు !

## రైతుబంధు కింద ప్రజాధనం దుర్వినియోగం

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు కింద దుర్వినియోగం చేసిన నిధులు రూ. 264 కోట్లు. గుట్టలు, క్వారీలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, ఇటుక బట్టీలకు రైతుబంధు ఇచ్చారు. వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, జనగామ, భూపాలపల్లి, ములుగు ఆరు జిల్లాల్లో ఇలాంటి భూములు సుమారు 24 వేల ఎకరాలు ఉన్నట్లు అధికారులు లెక్క తేల్చారు. ఏ మాత్రం సాగు యోగ్యంకాని ఈ భూములకు ఎకరాకు రూ. 10 వేల చొప్పున ఇప్పటి వరకు మొత్తం 11 విడతల్లో యజమానుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేశారు. ఇన్నాళ్లు సాగులోలేని వేల ఎకరాలకు రైతుబంధు కింద వందల కోట్లు చెల్లించడం బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెల్లిందంటూ అధికారులు సైతం అవాక్కవుతున్నారు. ఈ నివేదికను ప్రభుత్వానికి పంపినట్లు సమాచారం. ఈనెల 26 నుంచి రైతు భరోసా అమలు చేయనున్న నేపథ్యంలో వ్యవసాయ భూములకు మాత్రమే పెట్టుబడి సాయం అందించాలని కాంగ్రెస్ సర్కార్ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో వ్యవసాయ, రెవెన్యూ అధికారులు ఉమ్మడి జిల్లాలోని ఆరు జిల్లాల్లో క్షేత్రస్థాయిలో నిర్వహించిన సర్వేలో అనేక విస్తుపోయే విషయాలు వెలుగుచూసినట్లు తెలుస్తోంది.

### ఆరు జిల్లాల్లో ఈ విధంగా..

సాగుకు యోగ్యంకాని భూముల వివరాలు జిల్లాల వారీగా ఇలా ఉన్నాయి. వరంగల్ 2, 357 ఎకరాలు, హన్మకొండ 4,562, మహబూబాబాద్ 6, 852, జనగామ 5,696, ములుగు 2, 800, భూపాలపల్లి 513. ఉమ్మడి వరంగల్ ఆరు జిల్లాల్లో అత్యధికంగా మహబూబాబాద్‌లో జిల్లాలో సాగులోలేని భూములు 6.852 ఎకరాలు ఉన్నట్లు సమాచారం. అతి తక్కువగా భూపాలపల్లి జిల్లాలో 513 ఎకరాలు మాత్రమే రైతుబంధు పరిధిలో లేనట్లు ఊరూరా చేపట్టిన సర్వేలో అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. వరంగల్, జన గామ, హన్మకొండ జిల్లాల్లో 13, 722 ఎకరాలు వ్యవసాయేతర భూములను గుర్తించారు. వీటికి ఆరేండ్లుగా ఏటా రూ. 13.7 కోట్ల మేర పెట్టుబడి సాయం అందుతోందని అధికారులు గుర్తించారు. ఈ లెక్కన సుమారు రూ. 82. 3 కోట్ల ప్రజాధనం దుర్విని యోగం అయినట్లు వెలుగులోకి వచ్చింది.

### వందల ఎకరాల్లో ఎర్ర మట్టి క్వారీలకు..

ములుగు జిల్లా వ్యాప్తంగా 2,800 ఎకరాలు సాగుకు యోగ్యంగా లేవని అధికారులు గుర్తించారు. అత్యధికంగా ములుగు మండలంలో 1, 334 ఎకరాలు, అతి తక్కువగా కన్నాయిగూడెం మండలంలో 53 ఎకరాలు గుర్తించారు. సర్వేకు ముందు ఇప్పటి వరకు రాష్ట్రప్రభుత్వం 83, 448 మంది రైతులకు మొత్తం 1,75,750 ఎకరాలకు రైతుబంధు పథకాన్ని వర్తింపజ ◌ేసింది. మల్లంపల్లి మండలంలో దాదాపు 30 వరకు ఎర్రమట్టి క్వారీలుండగా, వీటి పరిధిలో వందల ఎకరా లుంది. వీటిని కూడా సాగుకు పనికిరాని భూములుగా గుర్తించారు. సర్వే అనంతరం 1, 72, 950 ఎకరాలకు రైతు భరోసా అందనుంది.

### అనర్హులను తొలగించే లక్ష్యంతో..

సాగులోలేని భూములకు పెట్టుబడి సాయం ఇవ్వబోమని ఇప్పటికే ప్రకటించిన ప్రభుత్వం.. రాష్ట్రవ్యాప్తంగా భూముల సర్వే నిర్వహించింది. ముఖ్యంగా మేజర్ గ్రామాలు, మండల, జిల్లాకేంద్రాలు, పట్టణ శివారు గ్రామాలపై ప్రభుత్వం ఎక్కువగా దృష్టి పెట్టింది. వీటి చుట్టుపక్కల ప్రాంతాల భూములపై ప్రత్యేకంగా సర్వే నిర్వహించింది. రియల్ ఎస్టేట్ వెంచర్లను పరిశీలించింది. వాటికి అనుమతి ఉన్నదా? లేదా? ఆ భూములను కమర్షియల్ ప్లాట్ గా విక్రయించారా? వ్యవసాయ భూమిగా విక్రయించారా? ప్రతి వెంచర్ కు నాలా కన్వర్షన్ పూర్తయిందా? లేదా? తదితర వివరాలను సేకరించింది. ఇప్పటికే రియల్ ఎస్టేట్ వెంచర్లను ఏర్పాటు చేసి వాటిపై రైతుబంధు పెట్టుబడి సాయం తీసుకున్నారా? ఎప్పటినుంచి, ఎంత మొత్తం తీసుకున్నారు? అనే అంశాలపై లెక్కలు వేసింది. గ్రామాల్లో సాగులోలేని భూములు, ముఖ్యంగా చెలకలు, కొండలు వంటి భూముల వివరాలు ఆరా తీసింది. ఆయా గ్రామాల్లో పంటలు సాగు చేయకుండా రైతుబంధు పెట్టుబడి సాయం పొందిన భూములు ఏ మేరకు ఉన్నాయనే వివరాలను అధికారులు సేకరించి ప్ర భుత్వానికి నివేదించినట్లు సమాచారం.

## ప్రభుత్వ ఉపాధ్యాయురాలికి కేంద్ర ప్రభుత్వం నుంచి బహుమతి

అక్షర దర్బార్,దుగ్గొండి: మండలంలోని నాచినపల్లి ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు వెలుదండి సుమలతకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ రూ.10వేల విలువగల నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా పుస్తకాలు బుధవారం పోస్ట్ ద్వారా పంపారు. గతేడాది జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఎంపిక క్రమంలో సుమలత తెలంగాణ నుంచి నేషనల్ జ్యూరీ స్థాయి వరకు ఎంపికయ్యారు. దీనికి గానూ కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ నేషనల్ బుక్ ట్రస్ట్ లో శాశ్వత సభ్యత్వాన్ని కల్పిస్తూ పుస్తకాలను పంపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ నాచినపల్లి పాఠశాల నుండి నేషనల్ జ్యూరీ స్థాయి వరకు వెళ్లడం అభినందనీయమని కొనియాడారు. ఉపాధ్యాయులు మధు సూదన్, శ్రీనివాస్, గీత, సుధీర్, కుమార్, మాధవరావు, కమల, వెంకన్న, ప్రదీప్ అభినందించారు.


కేంద్ర బహుమతితో ఉపాధ్యాయురాలు సుమలత


ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

## ఫీల్డ్ అసిస్టెంట్ ను విధుల్లో నుంచి తొలగించాలి

### ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు

అక్షర దర్బార్,శాయంపేట : గోవిందాపూర్ ఫీల్డ్ అసిస్టెంట్ ముప్పు చంద్రశేఖర్ ను విధుల నుంచి తొలగించాలని గ్రామస్తులు ఎంపీడీవోకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గోవిందాపూర్ గ్రామస్తుడు దుగ్యాల రజనీకాంత్ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ ముక్కు చంద్రశేఖర్ గ్రామంలో సరిగా విధులు నిర్వహించడం లేదని, గ్రామస్తులకు అందుబా టులో ఉండటం లేదని, వర్క్ ఐడీ కొట్టడం లేదని, పని దినాలలో ఎలాంటి బాధ్యత లేకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులకు గుర వుతున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో అర్హులైన వారి దగ్గర నుంచి డబ్బులు వసూలు చేస్తు న్నారని ఆరోపించారు. తక్షణమే ఫీల్డ్ అసిస్టెంటును విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజయ్య, చిరంజీవి, నవీన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.


అధికారులను వేడుకుంటున్న నిరుపేద మహిళ

## మీకో దండం.. మాకు న్యాయం చేయండి..

- పలుకుబడి ఉన్నోళ్లకే ఇల్లు ఇస్తారా...
- నడికూడ మండల కేంద్రంలో అధికారులను నిలదీసిన ప్రజలు

అక్షర దర్బార్, పరకాల : నడికూడ గ్రామసభలో ప్రజలు అధికా రులను నిలదీశారు. గురువారం మండల కేంద్రంలో ఇంచార్జ్ ఎంపీడీఓ చేతన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన సమావేశానికి మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్ కుమార్ పాల్గొన్నారు. సమావేశంలో లబ్ధిదారుల పేర్లు చదువుతుండగా గ్రామానికి చెందిన నిరుపేదలు అధికారులకు దండం పెడుతూ మాకు న్యాయం చేయాలని మొరపెట్టుకున్నారు. అధికారులు, నాయకులు నిరుపేదల కడుపు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్కరి రెండు మూడు పథకాలు ఇస్తున్నారని, నిరుపే దలకు ఒక్కటి కూడా ఇవ్వడం లేదని, నిజమైన అర్హులకు అన్యాయం చేస్తున్నారని అధికారులను నిలదీశారు. ప్రజా పాలన అంటే నిరుపేదలకు అన్యాయం చేయడమా లేక పలుకుబడి ఉన్నవారికి న్యాయం చేయడమా అని ప్రశ్నించారు. దీంతో పరకాల సిఐ క్రాంతి కుమార్, అధికారులు కలగచేసుకొని లిస్టులో పేరు లేకుంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కోరారు.




సమావేశంలో మాట్లాడుతున్న వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

# బ్యాంకుల భద్రతపై దృష్టి పెట్టాలి

- ప్రజల సొమ్ముకు రక్షణ కల్పించాలి
- అనుమానితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా
- ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకర్లకు పోలీస్ కమిషనర్ దిశానిర్దేశం

అక్షరదర్బార్, హన్మకొండ: వినియోగదారుల సొమ్ము కాపాడేందుకు బ్యాంకుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బ్యాంక్ అధికారులకు సూచించారు. వినియోగదారుల సొమ్ము భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై ట్రై సిటీ పరిధిలోని ప్రభుత్వ రంగ, ప్రైవేట్ బ్యాంకులకు చెందిన అధికారులతో గురువారం కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముందుగా వినియోగదారుల సొమ్ము భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను బ్యాంకర్లు వివరించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ.. బ్యాంకర్లు తప్పనిసరిగా బ్యాంకులతో పాటు ఏటీఎంల భద్రత కోసం సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయడంతోపాటు వారు ఏవిధంగా విధులు నిర్వహిస్తున్నారో క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలన్నారు. ముఖ్యంగా సీసీ కెమెరాల పనితీరుకు ఎప్పటికప్పుడు పరిశీలించడంతోపాటు, వీలైనంత వరకు బ్యాంక్ లోపల, బయట వైపు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా చోరీ యత్నించే అవకాశాలు వున్న ప్రదేశాల్లో సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే సీసీ కెమెరాల దృశ్యాలను క్లౌడ్ స్టోరేజీ లేదా ప్రత్యామ్నాయ స్టోరేజ్ సిస్టంలో భద్రపర్చాలన్నారు. ప్రస్తుతం నూతన టెక్నాలజీతో అలారం ఏర్పాటు చేసుకోవడంతో పాటు, అధిక భద్రత వున్న అల్మారాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బ్యాంక్ ప్రధాన కార్యాలయం నిబంధనలను అనుసరించి సాయుధ సిబ్బందితో తగిన భద్రతతో ఏర్పాటు చేయాలన్నారు. అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తుల పట్ల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ బ్యాంకర్లకు సూచించారు. సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీలు జితేందర్, తిరుమల్, దేవేందర్ రెడ్డి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ

# పేద ప్రజల అభివృద్దే ప్రజాపాలన లక్ష్యం..

## మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ

అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపల్ పరిధిలోనీ సి ఎస్ ఐ స్కూల్లో జరిగిన మూడవ రోజు ప్రజా పాలన 1,2,12,13,14 వార్డులలో సభలు నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ పేద ప్రజలను అభివృద్ధి చేయడమే ప్రజా పాలన ప్రభుత్వం యొక్క లక్ష్యమని, లిస్టులో ఎవరి పేరైనా రానిచో ఆందోళన చెందవద్దని మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కమిషనర్ కె .సుష్మ , పరకాల ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, ఒంటేరు సారయ్య, బండి రాణి, శనిగరపు రజిని నవీన్, మార్క ఉమా రఘుపతి గౌడ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఫాతిమా హమీద్ పాల్గొన్నారు.

# రోగులకు పండ్లు పంపిణీ

అక్షర దర్బార్, శాయంపేట : ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది పోతు సునీల్ ఆధ్వర్యంలో బీసీ ఐ, హెచ్ అండ్ ఎం మేనేజర్ ఇన్నారెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని పిహెచ్సీలో గురువారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శాయంపేట క్లస్టర్ ప్రొడ్యూసర్ యూనిట్ మేనేజర్ గుడిమల మానస చౌదరి, సిబ్బంది రవిచందర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న అధికారులు



గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

# గూడు లేని నిరుపేదలకు ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

అక్షర దర్బార్, చెన్నారావుపేట: గూడు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు. మండలంలోని జల్లి గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దొంతి హాజరై మాట్లాడుతూ పథకాల అమలులో ప్రజలు అందోళన చెందొద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకలు గ్రామస్తులు పాల్గొన్నారు.



సుభాష్ చంద్రబోస్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్

# బాలాజీ టెక్నో స్కూల్లో ఘనంగా జాతీయ శౌర్యదినోత్సవం

అక్షర దర్బార్, నర్సంపేట : లక్నేపల్లి బాలాజీ టెక్నో స్కూల్లో గురువారం జాతీయ శౌర్యదినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పెరుమండ్ల రాజేంద్రప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమంలో ఆజాద్ హిందూ ఫౌజ్ అనే సంస్థను ఏర్పాటు చేసి ఆంగ్లేయుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ధీర నాయకుడు సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. కార్యక్రమంలో ఎం.డి.రియాజుద్దీన్, భవానీ చంద్, యాకూబ్ రెడ్డి, ప్రదీప్ చౌదరి, క్రాంతి కుమార్, రవీందర్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలను పాటించాలి..

## పరకాల సిఐ క్రాంతి కుమార్

అక్షర దర్బార్, పరకాల : రోడ్డు రక్షణ వారోత్సవాలలో భాగంగా నడికూడ ప్రభుత్వ పాఠశాలలో పరకాల సిఐ వి క్రాంతి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అందరూ తూచా తప్పకుండా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తలకు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు తప్పకుండా సీట్ బెల్ట్ వేసుకోవాలని. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు. అందరూ విధిగా రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ జీవనం సాగించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న సిఐ క్రాంతి కుమార్

# 40 లీటర్ల గుడుంబా స్వాధీనం

## ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

అక్షర దర్బార్,శాయంపేట : గుడుంబా స్థావరాలపై దాడులు జరిపి 40 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైస్ సీఐ పి. తాతాజీ తెలిపారు. వివరాలు లోకి వెళితే పరకాల ఎక్సైజ్ సీఐ కథనం మేరకు మండలంలోని సూర్య నాయక్ తండా గ్రామంలో గురువారం నాడు గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ టీం, వరంగల్ అర్బన్ స్టేషన్ టీం, పరకాల స్టేషన్ టీం సంయుక్తంగా దాడులు జరిపి గుడుంబా తయారీకై నిలువ ఉంచిన 500 లీటర్ల షుగర్ పానకం ను ధ్వంసం చేసి గుగులోతు విజయ, జర్పుల జ్యోతి, బానోతు మమతలపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు, జ్యోతి, పద్మ, శిరీష రెడ్డి ఎక్సైజ్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.



గురువారం
23.01.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



సమావేశంలో మాట్లాడుతున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

- హద్దు మీరి ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోం
- పేదల బతుకులు ఆగం చేసేలా ప్రవర్తిస్తే సహించం
- ఓర్వలేకే గ్రామసభలు అడ్డుకుంటున్న బీఆర్ఎస్
- గులాబీ పార్టీ, బీజేపీ చాప్టర్ క్లోజ్
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఫైర్

# ఖబడ్దార్.. తోలు తీస్తం

అక్షరదర్బార్, హన్మకొండ: అబద్ధాలతో ప్రజలను రెచ్చగొట్టే వెదవలను కట్టేసి కొట్టాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఉద్యమాల పేరుతో కోట్లు కొల్లగొట్టి, ఇప్పుడు ప్రజలను మభ్యపెడుతున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీ చాప్టర్ క్లోజ్ అన్నారు. హనుమకొండ అశోక హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయిని మాట్లాడారు. బీఆర్ఎస్‌పై నిప్పులు చెరిగారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుస్తున్నామని, నాలుగు నెలలు ఆలస్యమైనా హామీలన్నీ అమలు చేస్తున్నామన్నారు. గ్రామసభలు ఏర్పాటు చేసి లబ్ధిదారులను ఎంపిక చేస్తుంటే బీఆర్ఎస్ నేతలు అవాంతరాలు కల్పిస్తూ ప్రజలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. పదేళ్లలో వాళ్లు చేసిందేమీ లేదని, మేము చేస్తుంటే ఓర్చుకోలేకపోతున్నారన్నారు. అర్హులను ఎంపిక చేసేందుకే గ్రామసభలు నిర్వహిస్తుంటే కాంగ్రెస్ శ్రేణులకే పథకాలు అని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అసలు లబ్ధిదారుల లిస్ట్ ఇంకా ఫైనల్ కూడా కాలేదన్నారు. ప్లాన్ ప్రకారం గ్రామసభలను అడ్డుకునే పనిలో గులాబీ శ్రేణులు ఉన్నాయని మండిపడ్డారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. జనవరి 26 నుండి నాలుగు పథకాలు అర్హులకు అందుతాయని స్పష్టం చేశారు. బావా బామ్మర్దులు ఇద్దరు తలుపులు పెట్టుకొని ఇంట్లో కూర్చోవాల్సిందేనని, దున్నపోతుల్లా తిని బలిసిన నేతలు ఇప్పుడు లొల్లి చేస్తున్నారన్నారు. హద్దు మీరి ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోబోమని, పేదల బతుకులు ఆగం చేసేలా ప్రవర్తిస్తే తోలు తీసి కట్టేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, టీపీసీసీ కార్యదర్శి ఈవీ శ్రీనివాస్ రావు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, మామిండ్ల రాజు, గుంటి శ్రీనివాస్, చీకటి శారద ఆనంద్, మానస రాంప్రసాద్, విజయలక్ష్మి సురేందర్, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు నివారించాలి

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వడ్డేపల్లిలోని పింగిలి డిగ్రీ కాలేజీలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రమాదాల నివారణకు రహదారి భద్రత పాటించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు వేగ నియంత్రణతో వాహనాలు నడిపితే ప్రమాదాలు నివారించవచ్చన్నారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న హన్మకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి

# జైలుకెళ్లినా బుద్ధిమారలే..

- మొత్తం 14 చోరీలు, పలుమార్లు శిక్ష
- సులువుగా డబ్బు సంపాదించేందుకు దొంగతనాలు
- హన్మకొండ పోలీసులకు పట్టుబడిన మహిళా దొంగ
- 188 గ్రాముల బంగారు అభరణాలు స్వాధీనం

అక్షరదర్బార్, హన్మకొండ: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ఒంటరి ప్రయాణికులే లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్న మహిళా దొంగను హనుమకొండ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. నిందితురాలి నుండి సుమారు రూ. 15 లక్షల 50 వేల రూపాయల విలువ గల 188 గ్రాముల బంగారు అభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టు సంబంధించి హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడించారు. వరంగల్ శివనగర్ ప్రాంతంలో నివాసం వుంటున్న కట్రోజు విజయ (50) భర్త కార్పెంటర్‌గా పనిచేస్తూ వచ్చిన అదాయంతో మద్యం సేవిస్తుండంతో ఇంటి అవసరాలకు డబ్బు లేకపోవడంతోపాటు, ఇల్లు గడవడం కష్టంగా మారింది. దీంతో సులభంగా డబ్బు సంపాదించేందుకు చోరీలకు సిద్ధపడింది. ఇందుకోసం బట్టల దుకాణాల్లో చీరల చోరీలతోపాటు బస్సులు, రైలు, ఆటోల్లో ఒంటరిగా ప్రయాణించే వాళ్లను లక్ష్యంగా చేసుకోని బంగారు అభరణాల చోరీలకు పాల్పడింది. ఈక్రమంలో తొలిసారి పోలీసులకు చిక్కి జైలుకు వెళ్ళింది. ఇదే రీతిలో ఇంతేజార్‌గంజ్ పరిధిలో 7 చోరీలకు, మట్టెవాడ, ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు చొప్పున, హసన్‌పర్తి, కొత్తగూడెం, ఖమ్మం రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకటి చొప్పున మొత్తం 14 చోరీలకు పాల్పడి పలుమార్లు జైలు జీవితం గడిపింది. జైలు నుంచి విడుదలైన అనంతరం ఆమెలో ఎలాంటి మార్పు రాకపోవడంతోపాటు, నిందితురాలు గత సంవత్స రం ఫిబ్రవరి నుంచి నాలుగు రోజు క్రితం వరకు నాలుగు చోరీలకు పాల్పడింది. దీంతో ప్రత్యేక దృష్టిపెట్టిన హనుమకొండ పోలీసులు నిందితురాలిని గుర్తించి ఆమె కదలికలపై నిఘా పెట్టారు. ఈ రోజు ఉదయం చోరీ సొత్తును అమ్మేందుకు టైలర్ స్ట్రీట్ వెళ్తుండగా అదుపులోని తీసుకొని తనిఖీ చేశారు. చోరీ సొత్తును గుర్తించి నిందితురాలిని అదుపులోకి తీసుకోని విచారించగా నేరాలను అంగీకరించారు. నిందితురాలిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన హన్మకొండ ఇన్స్ స్పెక్టర్ సతీష్, క్రైమ్ ఎస్సై కిశోర్, అడ్మిన్ ఎస్సై అశోక్ కుమార్, ఏఏవో సల్మాన్ పాషా, హెడ్ కానిస్టేబుళ్ళు నారాయణ, రహూఫ్, కానిస్టేబుళ్ళు మహేష్, అశోక్, వీరన్న, భాస్కర్‌ను ఏసీపీ అభినందించారు

# చావులోనూ వీడని స్నేహ బంధం

- రెండు రోజుల వ్యవధిలో స్నేహితుల మృత్యువాత
- బైక్ అదుపుతప్పడంతో తీవ్రగాయాలు
- రెండు రోజుల పాటు కోమాలో ఉండి మృతి
- మహదేవపూర్ లో అలుముకున్న విషాద ఛాయలు

అక్షర దర్బార్,కాటారం :

వారిద్దరూ చెడ్డీ దోస్తులు..ఎక్కడికి వెళ్లినా కలిసి వెళ్లేవారు..కలిసే వచ్చేవారు.ఒకరోజు కలవకున్నా కనీసం ఫోన్లో అయినా పలకరించుకోనిదే రోజు గడవని గాఢ స్నేహ బంధం వారిది.చివరకు చావులోనూ వారి స్నేహ బంధం విడదీయరానిదంటూ రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృత్యువాతపడిన ఘటన వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది . స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలకేంద్రానికి చెందిన ఎండీ రహీం (22),జాబ్రీ అర్బాజ్(21) లు స్నేహితులు .వీరు మహదేవపూర్లో చికెన్ సెంటర్ లో పనిచేస్తూ జీవనోపాధి పొందుతుండేవారు. ఈ మధ్యకాలంలో అర్బాజ్ కుటుంబం మంచిర్యాలకు షిఫ్ట్ కావడంతో అర్బాజ్ తన స్నేహితుడైన రహీంను కలవడానికి మహదేవపూర్ కు వచ్చిపోతుండేవాడు. ఈ నేపథ్యంలోనే మహారాష్ట్రలోని సిరోంచాలో ఉర్సు







అర్బాజ్, రహీం (ఫైల్ ఫొటోలు)

ఉత్సవాలు ఉండడం అక్కడికి వెళ్లడానికి మహదేవపూర్ కు చేరుకున్న అర్బాజ్ రహీంతో కలిసి ఉర్సు కు వెళ్లారు. రాత్రంతా జాగారం చేసిన వారిద్దరూ సోమవారం తెల్లవారుజామున మహదేవపూర్కు వస్తుండగా బైక్ అదుపుతప్పడంతో కిందపడ్డారు. ఈ ఘటనలో వారిద్దరీ తలలకు బలంగా తగలడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. గమనించిన స్థానికులు అంబులెన్స్ ద్వారా మహదేవపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో ఎంజీఎం అక్కడి నుండీ హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## రెండు రోజుల్లో నే ఇద్దరు మృతి

బైక్ అదుపుతప్పి తీవ్రగాయాలతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన రహీం,అర్బాజ్లు రెండు రోజుల వ్యవధిలో మృత్యుఒడిలోకి చేరుకోవడం మహదేవపూర్ లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కలిసి మెలసి తిరిగిన స్నేహితులు కాస్తా కలిసే మృతిచెందడంతో వారి తల్లిదండ్రులు తల్లడిల్లుతున్నారు. సోమవారం నుండి కోమాలోనే ఉన్న స్నేహితులిద్దరిలో రహీం బుధవారం హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రి లో చికిత్సపొందుతూ మృతిచెందగా మరునాడైన ఈరోజు అర్బాజ్ సైతం చికిత్స పొందుతూ ప్రాణం విడిచాడు. ఇద్దరూ పేద కుటుంబాలకు చెందిన వారు కాగా రహీం ఇంటికి పెద్ద కొడుకై కుటుంబాన్ని పోషించాల్సిన పరిస్థితి. మరోవైపు అర్బాజ్ సంపాదించి తీసుకొస్తేనే ఆ ఇల్లు గడిచేది.ఇలా ఒకరికొకరూ చావులోనూ మమ్మల్ని ఎవరూ విడదీయలేరంటూ మృత్యు ఒడిలోకి జారుకున్న తీరు కంటతడిపెట్టించింది.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

రోడ్డు ప్రమాదంలో గాయపడిన రహీం కుటుంబానికి గురువారం జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.నిరుపేద కుటుంబానికి చెందిన రహీంకు సొంత ఇల్లు కూడా లేకపోవడం అత్యంత బాధాకరమని రాబోయే కాలంలో తన వంతుగా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి వారి కుటుంబానికి అండగా ఉంటానని మారుతి పేర్కొన్నారు.

# తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు



అక్షర దర్బార్,శాయంపేట : తండ్రికి తలకొరివి పెట్టి రుణం తీర్చుకున్న పెద్ద కూతురు ఘటన మండలంలోని గంగిరేణి గూడెం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గండి మొగిలి అనారోగ్యంతో మృతి చెందాడు. మొగిలికి ముగ్గురు కూతుర్లు ఉన్నారు. కొడుకులు లేకపోవడంతో పెద్ద కూతురు రాపర్తి ఉమ తండ్రి చివరి కోరికను నెరవేర్చింది.



లక్ష సంతకాల సేకరణ చేపడుతున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, శ్రేణులు

- కార్మిక భవన స్థలం జోలికి వెళ్తే తస్మాత్ జాగ్రత్త
- బీఆర్ఎస్ కు పట్టిన గతే మీకు పడుతుంది
- బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు
- అజంజాహి కార్మిక భవన పరిరక్షణ కోసం లక్ష సంతకాల సేకరణ

# కొండా మురళీ.. ఖబడ్దార్..

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ అజంజాహి కార్మిక భవన స్థలం జోలికి వెళ్లిన బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో అందరికీ తెలిసిందే అని అదే గతి మీకు పడుతుంది తస్మాత్ జాగ్రత్త అని కొండా మురళిని బీజేపీ రాష్ట్ర నాయకుడు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఘాటుగా హెచ్చరించారు. వరంగల్ అజంజాహి కార్మిక భవన పరిరక్షణ కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో లక్ష సంతకాల సేకరణ చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం లక్ష్మీపురంలోని కూరగాయల మార్కెట్ ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఎర్రబెల్లి ప్రదీప్ రావు ప్రారంభించి మాట్లాడారు. 70 సంవత్సరాలుగా కార్మిక భవనం కార్మికులకు అందరికీ నీడలా నిలిచిందన్నారు. కొండా మురళి, బడా వ్యాపారవేత్తతో కలిసి ఆ భవనాన్ని కూల్చి కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించే ప్రయత్నాల్లో ఉన్నారన్నారు. కార్మికులకు అండగా ఉంటానని, సొంత డబ్బుతో మళ్లీ కార్మిక భవనాన్ని నిర్మిస్తానని హామీ ఇచ్చి ఇప్పటికే రోజులు గడుస్తున్నా ఏ ఒక్క పని చేపట్టకపోగా కోర్టు నుంచి స్టే తెచ్చుకునే విధంగా బడా వ్యాపారవేత్తకు సలహాలు ఇస్తున్నారన్నారు. అఖిలపక్షం నేతలు, కార్మిక భవనం కార్మికులకు చెందే వరకూ పోరాడుతామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వరరావు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# మానేరు బ్రిడ్జి నిర్మాణ సాధన కమిటీ ఎన్నిక

### - నిర్మాణం పూర్తయ్యే వరకు ఉద్యమిస్తామని తీర్మానం

అక్షరదర్బార్, టేకుమట్ల : మానేరుపై టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి– ఓడేడు అసంపూర్తిగా వదిలేసిన వంతెన నిర్మాణాన్ని త్వరగా చేపట్టి పూర్తి చేయాలని వివిధ రాజకీయ పార్టీలు, కుల సంఘాల నాయకులతో కలిసి మానేరు వంతెన నిర్మాణ సాధన కమిటీని గురువారం టేకుమట్ల మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా పొన్నం బిక్షపతి గౌడ్ (బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు), కన్వీనర్ గా మారపల్లి మల్లేష్ (సిపిఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి), కో కన్వీనర్ గా ఎల్కటి రాజయ్య (ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు), రేణిగుంట్ల శంకర్ (ఎమ్మార్పీఎస్ టేకుమట్ల), అరకొండ రాజయ్య (అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు), అంబాల అనిల్(ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు) రాజు, దేవేందర్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వంతెన నిర్మాణ సాధన కమిటీ సభ్యులు మాట్లాడుతూ త్వరగా వంతెన పనులను ప్రారంభించి పూర్తి చేయాలని, రోడ్డు టాక్స్ పేరున ప్రైవేటు వ్యక్తులు వసూలు చేస్తున్న అక్రమ వసూళ్లను ఆపివేసి, వంతెన నిర్మాణం పూర్తయ్యే వరకు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిచో అన్ని కుల సంఘాలతో పాటు ప్రజలను ఏకం చేసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



# క్రీడల అభివృద్ధి కోసం అన్ని వర్గాలతో సమావేశం

### జేఎన్ఎస్ ను సందర్శించిన కలెక్టర్ ప్రావీణ్య

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండలోని జవహార్ నెహ్రూ స్టేడియాన్ని కలెక్టర్ ప్రావీణ్య గురువారం సందర్శించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కలెక్టర్ స్టేడియంలో కలియతిరిగారు. అలాగే జేఎన్ఎస్ ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్, జిమ్నాస్టిక్ హాల్ ను పరిశీలించారు. హనుమకొండ డివైఎస్ఓ గుగులోత్ అశోక్ కుమార్ కలెక్టర్ కు స్టేడియంలోని మౌలిక వసతులపై వివరించారు. స్విమ్మింగ్ పూల్‌లో మైనర్ రిపేర్‌లపై వివరించారు. గేటు ఎదుట నీరు నిలవకుండా కల్వర్టు ఏర్పాటు చేయాలని, సీసీ రోడ్డు కూడా ఏర్పాటు చేయాలని ఇంజినీర్లకు సూచించారు. అనంతరం ఇండోర్ స్టేడియంలోని బ్యాడ్మింటన్ కోర్టు, జిమ్నాస్టిక్ హాల్ మరమ్మతులపై అశోక్ కుమార్ కలెక్టర్‌కు వివరించారు. అలాగే నూతనంగా ఏర్పాటు చేస్తున్న రెజ్లింగ్, కబడ్డీ ఇండోర్ స్టేడియం పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ హనుమకొండలో క్రీడల అభివృద్ధి కోసం అన్ని వర్గాలతో సమావేశం నిర్వహించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఇంజనీర్లు, కోచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.





# కాంట్రాక్టర్లు ముందుకు రావట్లే..

- గత ప్రభుత్వ నిర్వాకమే కారణం
- ఒప్పించి, మెప్పించి శంకుస్థాపనలు చేస్తున్నాం..
- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ
- వరంగల్ తూర్పులో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

అక్షరదర్బార్, వరంగల్ : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పనులు కేటాయించి నిధులు మంజూరు చేయకపోవడం వల్ల కాంట్రాక్టర్లు అభివృద్ధి పనులకు టెండర్లు వేయడానికి ముందుకు వచ్చే పరిస్థితి లేదని రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణశాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొండా సురేఖ తెలిపారు. ప్రజల అవసరాలు, సమస్యలను దృష్టిలో ఉంచుకొని వర్షాకాలం వస్తే పనులు చేపట్టే పరిస్థితి ఉండదని, ఇందుకోసం కాంట్రాక్టర్లను ఒప్పించి, మెప్పించి శంకుస్థాపనలు నిర్వహిస్తున్నామని అన్నారు. పెండింగ్ బిల్లుల చెల్లింపు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ నగరానికి ప్రత్యేకంగా రూ.187 కోట్లను విడుదల చేసిందని అన్నారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని 22వ డివిజన్ మర్రి వెంకటయ్య కాలనీలో ముఖ్యమంత్రి సహాయ నిధి నిధులు రూ.2 కోట్ల 60 లక్షల తో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.50 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్, డ్రైనేజీ పనులకు 35 వ డివిజన్ లోని ఏసీ నగర్‌లో స్మార్ట్ సిటీ నిధులు రూ.2 కోట్ల 90 లక్షల వ్యయంతో నిర్మించే పనులను అదే డివిజన్ లో రూ . 30 లక్షల బల్దియా సాధారణ నిధులతో నిర్మించే అంతర్గత రహదారుల పనులను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డాక్టర్ అశ్విని వాకడే అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు కుమారస్వామి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### అధికారులకు ఆదేశాలు

హన్మకొండ రాంనగర్‌లోని తన నివాసంలో మంత్రి కొండా సురేఖ ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఆయా శాఖలు అధికారులను ఫోన్లలో సంప్రదించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. సులువుగా పరిష్కరించాల్సిన సమస్యల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను మంత్రి సురేఖ మందలించారు. జనవరి 26 నుంచి అమలు చేస్తున్న నూతన పథకాలు అర్హులకు అందేలా ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నందున ఈ విషయంలో ఆందోళన చెందవద్దని సురేఖ ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఖోఖో ఆడుతూ విద్యార్థి మృతి

### - ఉన్నత పాఠశాలలో ఘటన



అక్షరదర్బార్, నార్నూర్: ఆదిలాబాద్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. ఖోఖో ఆడుతూ ఓ విద్యార్థి మృతి చెందాడు. నార్నూరు మండలంలోని భీంపూర్ గ్రామానికి చెందిన రాథోడ్ రవీందర్, శీలబాయి దంపతులకు ఇద్దరు కొడుకులు, ఒక కూతురు సంతానం. పెద్ద కొడుకు సిద్దు ఇంటి వద్ద వ్యవసాయ పని చేస్తుండగా కూతురు చదువుకుంటుంది. చిన్న కొడుకు రాథోడ్ బన్నీ ఆరవ తరగతి నుంచి 8వ తరగతి వరకు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చదువుకున్నాడు. ఈ ఏడాది నార్నూరు మండలంలోని భీంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతిలో చేరాడు. మూడేళ్ల క్రితం గుండె సంబంధిత సమస్య ఉండడంతో ఓపెన్ సర్జరీ చేసినట్లు తెలిసింది. 26 జనవరి గణతంత్ర దినోత్సవ సందర్భంగా గురువారం పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఖోఖో పోటీల్లో పాల్గొన్న విద్యార్థి రాథోడ్ బన్నీ అవుట్ కావడంతో పక్కకు కూర్చున్నాడు. ఆకస్మికంగా అక్కడే స్పృహ కోల్పోయి కింద పడడంతో గమనించిన పాఠశాల సిబ్బంది హుటాహుటిన రాథోడ్ ను మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుడు డాక్టర్ రాంబాబు విద్యార్థి పరిస్థితిని గమనించి సీపీఆర్ చేశారు. శరీరంలో ఎటువంటి స్పందన లేకపోవడంతో మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం తెలుసుకున్న ఎంఈఓ ఆసుపత్రిలో విద్యార్థి మృతదేహాన్ని పరిశీలించారు. సంఘటనపై ఆరా తీశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని చెప్పారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# రామ్ గోపాల్ వర్మకు 3 నెలల జైలు

- చెక్ బౌన్స్ కేసులో ముంబయి కోర్టు తీర్పు
- నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ



అక్షరదర్బార్, హైదరాబాద్: చెక్ బౌన్స్ కేసులో దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు ముంబయి కోర్టు 3 నెలల జైలు శిక్ష విధించింది. ఆయనపై నాన్బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. మూడు నెలల్లో ఫిర్యాదుదారుడికి రూ.3.7లక్షల పరిహారం చెల్లించాలని అంధేరీ మెజిస్ట్రేట్ కోర్టు ఆదేశించింది. 2018లో మహేశ్ చంద్ర అనే వ్యక్తి వర్మపై ఈ చెక్ బౌన్స్ కేసును వేశారు. అయితే 2022 ఏప్రిల్లో రూ.5000 నగదు పూచీకత్తుతో కోర్టు వర్మకు బెయిల్ మంజూరు చేసింది. దీనిపై గత ఏడేళ్లుగా వాదనలు జరుగుతున్నాయి. రామ్గోపాల్ వర్మ కోర్టుకు హాజరు కాలేదు. దీంతో న్యాయస్థానం జనవరి 21న(మంగళవారం) రామ్గోపాల్ వర్మకు శిక్షను విధిస్తూ అంధేరీ మేజిస్ట్రేట్ వైపీ పూజారి నాన్బెయిలబుల్ వారెంట్ను జారీ చేశారు. అంధేరీ కోర్టు తీర్పుపై స్పందించారు వర్మ. "ఈ కేసు గురించి స్పష్టత ఇవ్వాలని అనుకుంటున్నా. ఇది 7 ఏళ్ల క్రితం జరిగిన విషయం. నా మాజీ ఉద్యోగికి సంబంధించిన రూ.2.38 లక్షల చెక్ బౌన్స్ కేసు. ప్రస్తుతం ఈ కేసు కోర్టులో ఉన్నందున దీనిపై ఇంతకు మించి ఏమీ చెప్పలేను' అని రామ్ గోపాల్ వర్మ అన్నారు.



# నో హెల్మెట్.. నో పెట్రోల్..

- పెట్రోల్ బంకుల యజమానులు నిబంధనలు పాటించాలి
- జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి

అక్షరదర్బార్, వరంగల్: జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2025 పురస్కరించుకొని జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిసిపి రవీందర్, ఆర్టీవో సత్యపాల్ రెడ్డి, డిసిఎస్ ఓ కిష్టయ్యతో పాటు పెట్రోల్ బంక్ యజమానులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నో హెల్మెట్ – నో పెట్రోల్ అనే నిబంధనలు పెట్రోల్ బంక్ యజమానులు పాటించాలని అన్నారు. పెట్రోల్ బంక్ యజమానులు ట్రాఫిక్ నిబంధనల బోర్డులను ప్రదర్శించి వాహనదారులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఆర్టీఏ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించి ప్రమాదాలను అరికట్టాల్సిందిగా ప్రజలకు అవేర్నెస్ కల్పించాలని ఆర్టీఏ అధికారులను ఆదేశించారు. రోడ్డు రవాణా సంస్థ వారు ప్రజల అవేర్నెస్ కల్పించాలని, వారు ప్రతి వాహన శోధకులకు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, రోడ్డు దాటడానికి సురక్షితమైన ప్రదేశాన్ని ఎంచుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడప కూడదు, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదు, అతివేగం ప్రమాదకరం, నిర్లక్ష్యం ఓవర్టేక్ చేయరాదు అనే స్లొగన్స్ ను అడుగడుగునా ఏర్పాటు చేసేలా, రోడ్డు మూల మలుపులకు జాగ్రత్తగా వెళ్లవలసిందిగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆర్టీఏ అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు డ్రైవింగ్ పైన అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ ఆర్టీఏ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శోభన్ బాబు, పెట్రోల్ బంక్స్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, పెట్రోల్ బంక్ డీలర్లు, పౌర సరఫర అధికారి, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



ఏసీబీ అధికారులకు పట్టుబడిన ఎస్టీవో

# ఏసీబీ వలలో అవినీతి చేప

- రిటైర్డ్ ఉపాధ్యాయుడి నుంచి లంచం డిమాండ్
- రూ. 10 వేలు తీసుకుంటూ పట్టుబడిన ఎస్టీవో

అక్షరదర్బార్, పెద్దపల్లి: రిటైర్డ్ ఉపాధ్యాయుడి నుండి రూ. 10వేలు లంచం తీసుకుంటూ పెద్దపల్లి జిల్లా రామగుండం ఎస్టీవో ఏకుల మహేశ్వర్, అఫీస్ సబార్డినేట్ రెడ్డవేని పవన్ ఏసీబీకి రెడ్హ్యాండెడ్గా పట్టుబడ్డారు. పెన్షన్ మంజూరు కోసం రిటైర్డ్ ఉపాధ్యాయుడు కన్నూరి ఆనందరావును ఎస్టీవో లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించాడు. ఈక్రమంలోనే ఇవాళ నగదు ఇస్తుండగా రెడ్హ్యాండెడ్గా పట్టుకొని ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు.

# తల్లి, కుమార్తెల ఆత్మహత్య

- పోలీసులు విచారించారని మనస్థాపంతో దారుణం
- ఖమ్మం జిల్లా నిదానపురం గ్రామంలో విషాదం



అక్షరదర్బార్, ఖమ్మం: దొంగతనం కేసులో భర్తను పోలీసులు తీసుకెళ్లారనే అవమాన భారంతో మహిళ తన ఇద్దరు పిల్లలకు ఉరేసి, తానూ ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన ఖమ్మం జిల్లా మధిర మండలంలో విషాదం నింపింది. నిదానపురం గ్రామానికి చెందిన షేక్ బాజీ , ఫైజా (35) ఐదేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు. ఐదు నెల క్రితం వరకు బాజీ కుటుంబంతో కలిసి ఖమ్మంలో బైక్ మెకానిక్గా పనిచేసేవాడు. ఇదే సమయంలో బాజీపై కొంతకాలం క్రితం పలు పోలీస్ స్టేషన్లలో బైక్, చైన్ స్నాచింగ్ దొంగతనాల కేసులు నమోదయ్యాయి. గతంలో పోలీసులు ఇతన్ని అదుపులోకి తీసుకుని విచారించారు. బుధవారం సాయంత్రం ఇద్దరు పోలీసులు బాజీ వద్ద ఓ బైక్ తాళం తీసుకుని వెళ్లారు. ఇవాళ ఉదయం మళ్లీ వచ్చి అతణ్ణి కూడా తీసుకెళ్లారు. ఈ సమయంలో పోలీసులు వారి ఇంటిని కూడా తనిఖీలు చేశారు. బాజీ భార్య ఫైజా, అతని తండ్రిని పలు ప్రశ్నలు అడిగారు. తరువాత తండ్రి బయటకు వెళ్లిన తరువాత ఫైజా ఇద్దరు పిల్లలను ఇంట్లో రేకుల కడ్డీలకు ఉరేసి చంపి, తాను ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గమనించన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వైరా ఏసీపీ రెహమాన్ ఘటనా స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పోలీసులు రెండు సార్లు వచ్చి బాజీతో పాటు అతని కుటుంబ సభ్యులను ప్రశ్నించడం వల్లనే అతని భార్య, ఇద్దరు పిల్లలు ఉరేసుకున్నారని వారి బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు మధిర గ్రామీణ పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న కొత్త పల్లి రవి

# ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

అక్షర దర్బార్, తొర్రూరు: ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి మండిపడ్డారు. గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రం లోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు గ్రామసభలలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందన్న ప్రచారం బూటకమైందని ఆరోపించారు. సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ...ఆరు గ్యారెంటీ ల అమలు కోసం అనేక ఉద్యమాలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం సరికాదని అన్నారు. సమావేశంలో నాయకులు జక్కుల యాకయ్య, శ్రీరాం పుల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.

# ఆస్పత్రుల్లో ఆకస్మిక తనిఖీలు

- అల్ట్రా సౌండ్ మిషన్ల పరిశీలన
- బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశాలు



అక్షరదర్బార్, భూపాలపల్లి ప్రతినిధి: ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని యోధా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, దేవ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల లోని అల్ట్రా సౌండ్ మెషిన్ లను పరిశీలించారు. అనంతరం జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ.. ప్రైవేటు ఆసుపత్రులలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వైద్య సేవలు అందించాలని, అనుమతి పత్రాలను, వార్డులలో, పేషెంట్స్ కి అందిస్తున్న సేవలు, వారికి కల్పిస్తున్న సౌకర్యాలు గురించి ఆసుపత్రులలో బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆసుపత్రులకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని, రిజిస్ట్రేషన్ లేని ఆస్పత్రులపై చట్టపర్యమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆసుపత్రి రిజిస్ట్రేషన్ పత్రాలు, బయో మెడికల్ వేస్ట్ రిజిస్ట్రేషన్, పొల్యూషన్, ఫైర్ పత్రాలను తనిఖీ చేశారు. ప్రైవేట్ ఆసుపత్రులలో చార్జిలిస్టు, టెస్టుల వివరాలు, డాక్టర్ల పేర్లు, స్టాఫ్ వివరాలు తెలుగులో డిస్ ప్లే చేసి ఉంచాలని తెలిపారు. అర్హత కలిగిన సిబ్బందిని మాత్రమే నియమించాలని సూచించారు. యోధ హాస్పిటల్ లో అల్ట్రాసౌండ్ మిషన్ పనితీరును పరిశీలించారు. ఆన్లైన్ లో విధిగా అప్లోడ్ చేస్తున్నారా లేదా చూశారు. రికార్డులను పరిశీలించి సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించి సాధారణ కాన్పులు చేయాలని సూచించారు. ప్రతి నెల విధిగా ఫామ్ ఎఫ్, సి సెక్షన్ ఆడిట్ ఫామ్ ఆఫీసుకు సబ్మిట్ చేయాలని ఆదేశించారు.